ప్రజల చేతిలో

www.ayudamdaily.com

# ఆయుధం

The Common People's Voice

శనివారం | ఆగస్టు 29, 2026 | సంపుటి : 7 | సంచిక : 78 | పేజీలు : 2

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు

## 'సర్' నోటీసు



**కరీంనగర్, ఆయుధం:** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నోటీసు వచ్చింది. మంత్రి తండ్రి పేరు తప్పుగా పడడంతో బీఎల్‌వో నోటీసులు ఇచ్చారు. నోటీసులకు స్పందించిన మంత్రి.. తండ్రి పేరు సవరణకు తగిన పత్రాలను బీఎల్‌వోకు అందజేశారు.



### భద్రకాళి ఆలయంలో ముగిసిన

## పవిత్రోత్సవాలు

- ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వరంగల్, ఆయుధం:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుతున్న పవిత్రోత్సవాలు నేటితో ముగిశాయి. శుక్రవారం పవిత్రోత్సవ క్రతు మహాపూర్ణాహుతి జరుపబడిన అనంతరం అమ్మవారికి పవిత్ర ధారణం జరిపి భక్తులను దర్శనానికి అనుమతించారు. వందలాది మంది భక్తులు పవిత్రలు అలంకరింపబడిన అమ్మవారిని దర్శించి తన్మయత్వంతో పులకించిపోయారు. భద్రకాళీ శరణం మమ అనే నామస్మరణతో దేవస్థానం మార్మోగింది. సంవత్సరం మొత్తంలో అమ్మవారికి జరుపవలసిన పూజారాధనలలో అర్చకులవల్లగానీ, భక్తుల వల్లగానీ, అధికారుల వల్లగాని సంభవించిన లోటుపాట్లు తెలిసీతెలియక జరిగిన అపచారములవల్ల సంక్రమించిన పాపము తొలగిపోయి శుద్ధిసంపాదనంతో పాటు అమ్మవారికి జరుపబడిన సంవత్సర ఆరాధనా సంపూర్ణ ఫలప్రాప్తి జరిగి లోకకళ్యాణం కోసం ఈ పవిత్రోత్సవాలను దేవాలయాలలో జరుపుతారు. దేశం మొత్తంలో భద్రకాళీ అమ్మవారి ఆలయం వైదికాగమ శాస్త్రానుసారం జరుపబడే పూజావిధానానికి అథారిటీగా ప్రజలు చెప్పుకుంటారు. ఇక్కడ జరిగే ఏ క్రతువైనా, ఉత్సవమైనా, ఆరాధనకైనా శాస్త్రాధారం తప్పకుండా ఉండితీరుతుంది. కాబట్టి వైదిక ఆగమ అనుయాయులు భద్రకాళీ గుడి సంప్రదాయాన్నే ఆచరణలో పెట్టుకుంటారు. శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులకు పురోహితులు రక్షాబంధాన్ని జరిపారు. శ్రావణ పౌర్ణమి రోజున పురోహితుడు ప్రజలకు రక్షాబంధనాన్ని జరపాలని భవష్య పురాణంలో ఉన్నట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఇంట్లో ఆడపచులతో ఆచారం ప్రకారం జరుపుకున్ననూ శాస్త్ర పద్ధతిని అనుసరించి మంత్రోచ్చారణతో పురోహితుడి చేత రక్షాబంధనం జరుపుకోవడం భక్తులు అదృష్టంగా భావించారు. ఈరోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.



### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూజలు

శ్రీ భద్రకాళి అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. పూజానంతరం అర్చకులు సత్యం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

### సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన

## సీతక్క, సురేఖ



రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ , మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, కమిషన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, మలక్‌పేట్ గవర్నమెంట్ హైస్కూల్ ఫర్ ది బ్లైండ్ గర్ల్స్ విద్యార్థినులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

– హైదరాబాద్, ఆయుధం







### ఎంపీ, ఎమ్మెల్యేలకు రాఖీలు కట్టిన

## మానసిక దివ్యాంగ చిన్నారులు



**హనుమకొండ, ఆయుధం:** సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ కనకదుర్గ కాలనీలోని తమ నివాసంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసిక దివ్యాంగ చిన్నారుల సమక్షంలో అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం నుండి వచ్చిన మానసిక దివ్యాంగ చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి రాఖీలు కట్టారు. పిల్లలు చూపించిన స్వచ్ఛమైన ఆప్యాయతకు ఎంపీ, ఎమ్మెల్యే లు ఇద్దరూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. రాఖీలు కట్టిన చిన్నారులకు ఎంపీ, ఎమ్మెల్యేలు స్వయంగా మిఠాయిలు తినిపించి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో కాసేపు సరదాగా మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... పండుగలు, వేడుకలు అంటే కేవలం మన కుటుంబ సభ్యులతోనే కాకుండా, సమాజంలో ప్రత్యేక ఆదరణ, ప్రేమాభిమానాలు అవసరమైన దివ్యాంగ పిల్లలతో కలిసి జరుపుకోవడంలోనే నిజమైన సంతృప్తి, ఆనందం ఉంటుందని తెలిపారు. మానసిక దివ్యాంగ పిల్లలకు సమాజంలో సరైన ప్రోత్సాహం, అనురాగం అందిస్తే వారు కూడా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. దివ్యాంగ చిన్నారులను ఆప్యాయంగా చూసుకుంటూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులను, ఉపాధ్యాయులను అభినందించారు. దివ్యాంగ పిల్లల సంక్షేమానికి, మల్లికాంబ మనోవికాస కేంద్రం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు, ప్రతినిధులు, చిన్నారులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో పెరిగిన క్రైమ్

- హైదరాబాద్‌లో తగ్గిన తీవ్రమైన నేరాలు
- డీజీపీ సీవీ.ఆనంద్ వెల్లడి

2 లో

### పాలకుర్తిలో ఘనంగా

## జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి, ఆయుధం:** జంధ్యాల పౌర్ణమి (నూలు పోగుపౌర్ణమి)ని పురస్కరించుకొని సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల పద్మశాలిలు శ్రీభక్త మార్కండేయ మహర్షికి సమర్పించే పట్టు వస్త్రాలను కుల పెద్ద చిలుకమారి ఉప్పలయ్య ఇంటి నుండి పద్మశాలీలు బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలో గల ఓంకారేశ్వర ఆలయం(పంచగుళ్ల) దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం ఓంకారేశ్వర ఆలయం (పంచగుళ్ల) దేవాలయ ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ శ్రీ భక్త మార్కండేయ స్వామికి పంచామృతా భిషేకం, గణపతి హోమము, యజ్ఞోపవిత ధారణ జరిపారు. అనంతరం పద్మశాలీ లు జంజిరాలను యజ్ఞోపవితాదారణ చేసి, గాయత్రీ మంత్రం షోడశ ఉపచార పూజతో, మార్కండేయ పూజతో ఉచ్చరించి భక్తి శ్రద్ధలతో జంజిరాలను ధరించారు. నూలు పోగు ఉద్భవించిన పవిత్రమైన నూలు పౌర్ణమి, రక్షా బంధన్ ను పట్టణ పద్మశాలిలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో లక్ష్మీ ప్రసన్న, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, సలహాదారులు కాటబత్తిని రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, ప్రముఖ జర్నలిస్టు మార్గం లక్ష్మినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, నాగన్న, దేవేందర్, పట్టణ పద్మశాలి సంఘ నాయకులు కాటబత్తిని సోమేశ్వర్, పెనుగొండ వెంకటేశ్వర్లు, వైట్ల పుండరీకుడు, మేడారపు సోమనారాయణ, ఎనగందుల శ్రీనివాస్, గూడెల్లి సోమశేఖర్, ఉపేందర్, చిలుకమారి రమేష్, సోమనర్సయ్య, వైట్ల శ్రీహరి, చిలుకమారి సమ్మయ్య, కుమార్, హరికృష్ణ, కుమారస్వామి, వెంకన్న, పెనుగొండ కిష్టయ్య, గౌరయ్య, ఉప్పలయ్య, కూరపాటి అభిలాష్, యాకయ్యలతో పాటు ఆలయ సిబ్బంది రాములు, రమేష్ తదితరులు కులస్తులు అందరూ పాల్గొన్నారు.





### ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి

## రాఖీ కట్టిన చిన్నారులు

**హనుమకొండ, ఆయుధం:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బాలసముద్రంలోని 'మల్లికాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ అండ్ డి సేబిలిటీస్' ఆశ్రమానికి చెందిన చిన్నారులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆయనకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. వెంకట్రామ్ రెడ్డి చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారితో కాసేపు సమయం గడిపారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి, బహుమతులు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- మెప్సన్, న్యూ విజన్ డయాగ్నస్టిక్ సెంటర్లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు



**హనుమకొండ, ఆయుధం:** హనుమకొండలోని స్కానింగ్ , డయాగ్నొస్టిక్ సెంటర్లను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాకాజీ కాలనీ లోని మెప్సన్ డయాగ్నస్టిక్ సెంటర్, న్యూ విజన్ దయాగ్నస్టిక్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మెప్సన్ డయాగ్నస్టిక్ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్ అందులోని అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ గదులను పరిశీలించారు. డయాగ్నస్టిక్ సెంటర్ లో స్కానింగ్ ల వివరాలను స్కానింగ్ కేంద్రం ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ స్కానింగ్ కేంద్రంలో వివిధ రకాల స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన ధరల వివరాలను తెలిపే పట్టిక కింద పెట్టి ఉండటంతో స్కానింగ్ కేంద్రం ప్రతినిధులను కలెక్టర్ ప్రశ్నించారు. న్యూ విజన్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను తనిఖీ సందర్భంగా తాళం వేసి ఉండటంతో అక్కడి అండర్ గ్రౌండ్ (సెల్లార్ )ను పరిశీలించారు. ఈ రెండు డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు బిల్డింగ్ ప్లాన్ ప్రకారం పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలను డయాగ్నస్టిక్ కు ఉపయోగిస్తుండడంతో నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్యను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ కోసం అనుమతించిన ప్రదేశాలను ఎవరు కూడా ఇతర అవసరాలకు వినియోగించకూడదన్నారు. ధరల పట్టికను మరియు సేవలందిస్తున్న డాక్టర్ ల వివరాలను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి క్లినిక్, ఆసుపత్రి డయాగ్నొస్టిక్ సెంటర్లు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, పిసిపిఎన్డిటి చట్టం నియమాలను పాటించడంతో పాటుగా బయోమెడికల్, కాలుష్య నియంత్రణ మండలి నియమాలను అనుసరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య కాకతీయ కిడ్నీ సెంటర్, సిద్ధార్థ కార్డియాక్ సెంటర్, వినోద డెంటల్, మల్లిక చిల్డ్రన్స్ హాస్పిటల్ లను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ప్రదేశాన్ని మెడికల్ షాప్, ఇతర అవసరాలకు వినియోగిస్తున్న ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సందీప్, రంజిత్ పాల్గొన్నారు.



2 లో

### విద్యుత్ సంస్కరణల పేరిట

## దోపిడీకి కేంద్రం కుట్ర

- విద్యుత్ అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- విద్యుత్ పోరాట అమరుల సంస్మరణ దినం

# హనుమకొండ కలెక్టరేట్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి రాఖీ కట్టిన బాలసదన్ బాలికలు

**హనుమకొండ, ఆయుధం:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి సుబేదారిలోని బాలసదన్ బాలికలు రాఖీ కట్టారు. రాఖీ పర్వదిన ప్రాముఖ్యతను జిల్లా కలెక్టర్ వివరిస్తూ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు, ఆప్యాయతకు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని వివరించారు. బాల సదన్ బాలికలకు రక్షణగా నిలబడాలని తెలిపారు. ఈ వేడుకలలో బాలికలకు కలెక్టర్ రాఖీ కట్టారు. రక్షాబంధన్ రోజున తనకు రాఖీని కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖి పర్వదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి వేడుకలు జరుపుకోవడం పట్ల బాలికలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, బాల సదన్ సూపరింటెండెంట్ కళ్యాణి, బాల సదన్ బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.





## బల్దియా కమిషనర్ వెంకన్నకు రాఖీ కట్టిన మహిళా సిబ్బంది

**వరంగల్, ఆయుధం:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా మహిళా సిబ్బంది ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ టి.వెంకన్నకు రాఖీలు కట్టి, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ అనేది ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక అని పేర్కొన్న కమిషనర్, బల్దియా కుటుంబ సభ్యులంతా పరస్పర గౌరవం, స్నేహభావంతో పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఉమ, ఇందిర, జ్యోతి, చందన, మమత తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా దేవాలయంలో గాయత్రి దారణ

**వరంగల్, ఆయుధం:** జిల్లా పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో పోచమ్మ మైధన్ సాయిబాబా దేవస్థానం గాయత్రి ధారణపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా.లయన్ ఆడేపు రవీందర్ జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ పట్టణ అధ్యక్షులు డిఎస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, యువజన అధ్యక్షులు బేతి అశోక్ బాబు, పట్టణ గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్, మాచబత్తుల కుమారస్వామి, కూచన క్రాంతి కుమార్, బాసాని శ్రీనివాస్, చేనేత అధ్యక్షులు ఎలగం సాంబయ్య, మంత్రి కమలాకర్, దేవులపల్లి రాజు, మార్త ఆంజనేయులు, వెల్దండి లక్ష్మణ్, దుస్స అశోక్, అయ్యగారు గజ్జెల ఓంకార్ శాస్త్రి, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



## కేంద్ర నూతన విద్యుత్ చట్టంతో తీవ్ర నష్టం

- రైతులపై భారాలు మోపే విద్యుత్ డిస్కంలను విరమించుకోవాలి
- బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల 26వ వర్ధంతి కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్, ఆయుధం:** ప్రజలపై భారాన్ని వేసి ప్రైవేటీకరించే ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్ భాగ్ విద్యుత్ అమరవీరులు రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాల స్వామిల 26వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట ఓంకార్ భవన్ లో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని విద్యుత్ ప్రైవేటీకరణ చార్జీల పెంపును నిరసిస్తూ 9 వామపక్ష పార్టీలు ఏకతాటిపైకి వచ్చి వీరోచితంగా పోరాడాయని ఈ క్రమంలో ఆగస్టు 28న చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే లక్షలాదిమంది ప్రజానీకం కదిలి అప్పటి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారని అందులో భాగంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో వందలాది మందికి గాయాలై ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని దాంతో దిగివచ్చిన ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవడమే కాకుండా ఇప్పటివరకు కరెంటు చార్జీలు పెంచలేదని అన్నారు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తూ విద్యుత్తును కేంద్రం పరిధిలోకి తీసుకొని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిస్కంల పేరుతో రైతులపై భారాలు మోపేందుకు ప్రయత్నిస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ప్రజలు అప్రమత్తమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విద్యుత్తు విధానాలను నిరసిస్తూ బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు మొర్రి శ్రీను భూమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో రక్షాబంధన్ వేడుకలు



**వరంగల్, ఆయుధం:** రంగశాయిపేటలో రక్షాబంధన్ సంబరాలు కాకతీయ సేవా సమితి న్యాయ నిర్ణీత కోల రాము నివాసంలో ఘనంగా జరిగాయి. బుర్ర శృతి తమ్ముడు సందీప్ కుమార్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోల రాము మాట్లాడుతూ... అక్క తమ్ముల ఆప్యాయతలు అన్న చెల్లెళ్ళ అనురాగాలు పంచుకుంటూ ఒకరికి ఒకరు రాఖీ కట్టి వారి మధ్య సంబంధం ఏమిటో తెలుసుకునేలా వాడవాడల ఇంటి ఇంటిలో ఆనందాలు పంచుకున్నారు. ప్రతి ఇంట ప్రతీ ఒక్కరూ సంతోషంగా రాఖీలు ఒక బంధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కట్టుకున్నారు. రాఖీ పండుగ ఎప్పుడొస్తుందా మా అన్నయ్య లకు తమ్ముల కు రాఖీలు ఎప్పుడూ కట్టాలి అని ఒకరోజు ముందు నుండే ముఖంలో సంతోషాలను చూపించి కొని మావాళ్ళు మాకు ఎప్పుడూ రక్షణగా ఉంటారని నమ్మకాలు కలిగిన కుటుంబాలు మావి అని ప్రతీ అక్కా చెల్లెలు మనిభావాలతో ఆప్యాయతలు అనురాగాలతో ఉండాలని ఉంటామని చాటి చెప్పారు. ఉర్సు రోడ్డు లోని ముత్తినేని నరేందర్ నివాసంలో ముత్తినేని విజయ్ చందర్ కు చెల్లెలు శ్రావ్య రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు

## విద్యుత్ సంస్కరణల పేరిట దోపిడీకి కేంద్రం కుట్ర

- విద్యుత్ అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా విద్యుత్ పోరాట అమరుల సంస్మరణ దినం



**హనుమకొండ, ఆయుధం:** విద్యుత్ సంస్కరణల పేరిట కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాన్ని హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకువచ్చిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులను దోపిడీ చేయాలని సూస్తున్నదని అన్నారు. విద్యుత్ ను ప్రైవేటు పరం చేసి రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై పెనుభారం మోపేలా చూస్తున్నారని అన్నారు. విద్యుత్ ను కూడా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యుత్ పై కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నదని అన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించి ప్రజల హక్కుల కోసం అమరులైన యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతితో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్.అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, ఆలకుంట్ల యాకయ్య,చిలుకల బాబు, వెంకటేష్, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్‌ను తనిఖీ చేసిన బల్దియా కమిషనర్



**వరంగల్, ఆయుధం:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో బల్దియా సహకారంతో హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ అన్నపూర్ణ భోజన కేంద్రాన్ని (రూ.5 భోజనం)*ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన కేంద్రం (క్యాంటీన్) ద్వారా అందిస్తున్న భోజనం, పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వడ్డించే విధానం తదితర అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. వినియోగదారులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహార నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా క్యాంటీన్ భోజనం చేస్తున్న వినియోగదారులతో కమిషనర్ నేరుగా మాట్లాడి భోజనం రుచి, నాణ్యత, అందిస్తున్న సేవలు, పరిశుభ్రతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రూ.5కే అందిస్తున్న భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండేలా నిర్వాహకులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు.
ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, పేదలు, ఇతరులకు అందుబాటులో ఉండే ఈ సేవలో ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహార పదార్థాలను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వినియోగించాలని సూచించారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాలను అరికట్టాలి: AIYF**



**ఖమ్మం, ఆయుధం:** రక్షాబంధన్ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. AIYF రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాన బాల రామకృష్ణ నాయకత్వంలో AIYF మహిళా నాయకులు యమునా, ఉమా ఖమ్మం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రమణ మూర్తికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాఖీ పండుగ సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక మాత్రమే కాకుండా, సమాజంలో మహిళలకు రక్షణ, గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యతను గుర్తు చేసే సందర్భమని అన్నారు.
మహిళలపై వేధింపులు, హింస, అత్యాచారాలు పెరగకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఏసీపీని కోరారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. మహిళలపై జరిగే నేరాల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, కేసుల దర్యాప్తు, విచారణను వేగవంతం చేయాలని AIYF డిమాండ్ చేసింది. మహిళలు, యువతులు రాత్రి వేళల్లో కూడా భయపడకుండా స్వేచ్ఛగా తిరిగేలా నగరంలో పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచాలని కోరారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, విద్యాసంస్థలు, పని ప్రదేశాలు, ప్రజా రవాణా కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద భద్రతా చర్యలను బలోపేతం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో AIYF రాష్ట్ర సహాయ కార్యదర్శి నాన బాల రామకృష్ణ, ఖమ్మం జిల్లా కార్యదర్శి చింతల రమేష్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ఖమ్మం నగర కార్యదర్శి చిర్రా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యే దేశ సాధికారతకు పునాది

- "బాలికను చదివిద్దాం–దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం" సందేశంతో రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు.
- బాలికలను ఆశీర్వదించి మిఠాయిలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు, ఆయుధం:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం బాలికలు శుక్రవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును కలిసి రాఖీలు కట్టారు. "బాలికను చదివిద్దాం-దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం" అనే సందేశంతో ప్రత్యేకంగా రూపొందించిన రాఖీలను కలెక్టర్‌కు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలికలను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించడంతోపాటు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రత, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి మెరుగైన సేవలు అందించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బాలికల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసా కల్పించారు. జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రేమానుబంధంతోపాటు పరస్పర బాధ్యత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఒక బాలికను చదివించడం ద్వారా ఆమె భవిష్యత్తుతోపాటు కుటుంబం, సమాజం, దేశ పురోగతికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. బాలికలకు సురక్షితమైన వాతావరణం, సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.
ఈ కార్యక్రమంలో బాలల సహాయవాణి జిల్లా సమన్వయకర్త నరేష్, బాలసదనం సిబ్బంది అరుణ, రాణి, సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్‌కు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం

- జీ–20 గదిలో కార్యాలయం ఏర్పాటు

**ములుగు, ఆయుధం:** ములుగు పాత కలెక్టరేట్ లో ఇప్పటివరకు కొనసాగుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోకి తరలించినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జీ-20 గదిని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇకపై జిల్లా పౌర సంబంధాల శాఖకు సంబంధించిన అన్ని కార్యాలయ కార్యకలాపాలు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచే కొనసాగుతాయని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖకు సంబంధించిన అధికారిక సమాచార వ్యవహారాలు, మీడియా సమన్వయం, ఇతర కార్యాలయ కార్యకలాపాలు ఇకపై నూతన ఐడీఓసీ నుంచే నిర్వహించనున్నట్లు డీపీఆర్ఓ ఆ ప్రకటనలో వెల్లడించారు.



## వక్ఫ్ బోర్డులో నమోదైన మసీద్ఏఫలాహ్

- డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ను సన్మానించిన మత పెద్దలు, మస్జిద్ కమిటీ సభ్యులు

**వరంగల్, ఆయుధం:** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని లేబర్ కాలనీ మస్జిద్ఏఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ను మత పెద్దలు, ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మస్జిద్ఏఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి అవసరమైన ప్రక్రియలో ప్రత్యేక చొరవ తీసుకుని, తనవంతు సహకారం అందించినందుకు మత పెద్దలు, ముస్లిం సోదరులు మహమ్మద్ అయూబ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మసీదు అభివృద్ధి, ముస్లిం సమాజ సంక్షేమానికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన క్రైమ్

- హైదరాబాద్‌లో తగ్గిన తీవ్రమైన నేరాలు..
- డీజీపీ సీవీ.ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్, ఆయుధం:**

హైదరాబాద్‌లో తీవ్రమైన నేరాలు తగ్గినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో నేరాలపై పోలీసు అధికారులతో డీజీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వివరాలు వెల్లడించారు. తెలంగాణలో మూడేళ్లలో నేరాలు 7.15 శాతం పెరిగాయి. 202324లో 2,65,377 కేసులు నమోదు కాగా, 202526లో వీటి సంఖ్య 2,84,363కు పెరిగింది. డ్రగ్స్ కేసుల్లో 46.10% పెరుగుదల నమోదై 2,026 నుంచి 2,960 కేసులు పెరిగాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ కేసులు 25 నుంచి 451కి పెరిగాయి. ట్రాఫిక్ నేరాల్లో 9.48% పెరుగుదల నమోదైంది. మరోవైపు సైబర్ క్రైమ్ రేటు 13.29 శాతానికి తగ్గింది. ఆర్థిక నేరాలు 13.28%, తీవ్ర నేరాలు 10.33 శాతానికి తగ్గాయి. హైదరాబాద్ నగరంలో తీవ్రమైన నేరాలు 26.23% తగ్గగా, సైబరాబాద్‌లో డ్రగ్స్ కేసులు 90.98% పెరిగాయి. ఆదిలాబాద్‌లో డ్రగ్స్ కేసులు 57 నుంచి 219కి చేరాయి.
సమీక్ష సందర్భంగా అధికారులకు డీజీపీ పలు సూచనలు ఇచ్చారు. నెలవారీ క్రైమ్ రివ్యూలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రైమ్ రివ్యూలు కేవలం గణాంకాలకే పరిమితం కాకూడదన్నారు. నేరాల కారణాలు, పని విధానం, దర్యాప్తు నాణ్యత, కేసుల పరిష్కారంపై విశ్లేషణ చేయాలన్నారు. ఫీల్డ్ లెవల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో గుర్తించిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర ధోరణులను ముందుగానే గుర్తించి యాక్షన్ ప్లాన్‌లు రూపొందించాలని పేర్కొన్నారు. క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ (సీసీటీఎన్ఎస్) డేటా అప్‌డేట్ 96%కి చేరిందన్నారు. గతంలో ఈ ఇది 7080 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. ఏఐ, సీసీటీఎన్ఎస్, టీజీ కాప్, హాక్‌ఐ టెక్నాలజీ, ఈగల్, ఐసీజేఎస్, కొత్త క్రిమినల్ చట్టాల అమలుపైనా డీజీపీ సమీక్ష నిర్వహించారు. యూనిట్ స్థాయి జవాబుదారీతనం, సత్వర నిర్ణయాలు, ఫోకస్డ్ ఫీల్డ్ యాక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

Edited, Printed, Published and Owned by V.P.CHANDER. On Behalf of VNR MEDIA. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695